పాఠం 1

# దేవుడేమి కోరుతున్నాడో మీరు తెలుసుకునే విధానం

*బైబిలులో ఏ ప్రాముఖ్యమైన సమాచారం ఉంది?* (*1*)

*బైబిలు రచయిత ఎవరు?* (*2*)

*మీరు బైబిలును ఎందుకు పఠించాలి?* (*3*)

1. బైబిలు దేవుడిచ్చిన అమూల్యమైన బహుమతి. అది ఒక ప్రేమగల తండ్రి తన పిల్లలకు వ్రాసిన ఉత్తరం వంటిది. అది మనకు దేవుని గురించిన సత్యాన్ని అంటే ఆయనెవరు, ఆయన కట్టడలేమిటి అనేవి తెలియజేస్తుంది. సమస్యలనెలా ఎదుర్కోవాలో, నిజమైన సంతోషాన్ని ఎలా కనుగొనాలో అది మనకు వివరిస్తుంది. దేవున్ని ప్రీతిపర్చడానికి మనం ఏమి చేయాలో బైబిలు మాత్రమే మనకు తెలియజేస్తుంది. —కీర్తన 1:1-3; యెషయా 48:17, 18.

2. సా.శ.పూ. 1513 మొదలుకొని 1,600 సంవత్సరాల కంటే ఎక్కువకాలంలో దాదాపు 40 మంది వివిధ వ్యక్తులు బైబిలును వ్రాశారు. అది 66 చిన్న పుస్తకాలతో రూపొందించబడింది. బైబిలును వ్రాసినవారిని దేవుడు ప్రేరేపించాడు. వారు ఆయన తలంపులు వ్రాశారు గాని తమ స్వంత తలంపులు కాదు. కాబట్టి పరలోకమందున్న దేవుడే బైబిలు గ్రంథకర్త అంతేగానీ భూమిపైనున్న ఏ మానవుడూ కాదు.—2 తిమోతి 3:16, 17; 2 పేతురు 1:20, 21.

3. బైబిలు కచ్చితమైన విధంగా నకలు వ్రాయబడి, కాపాడబడేలా దేవుడు చూశాడు. మరే ఇతర పుస్తకం కంటే ఎక్కువగా బైబిళ్లు ముద్రించబడ్డాయి. మీరు బైబిలు పఠించడం ప్రతి ఒక్కరికీ ఆనందంగా ఉండకపోవచ్చు, అయితే మీరలా పఠించడాన్ని ఆపేందుకు దానిని అనుమతించకండి. ఏ వ్యతిరేకత ఉన్నప్పటికీ మీరు దేవున్ని తెలుసుకొని, ఆయన చిత్తాన్ని చేయడంపై మీ నిరంతర భవిష్యత్తు ఆధారపడి ఉంది. —మత్తయి 5:10-12; యోహాను 17:3.

